**మొజాంబిక్, సౌత్ ఆఫ్రికా, టాంజానియా మరియు కీన్యా లకు ప్రధాన మంత్రి పర్యటన**

**(జులై 7 నుండి 11, 2016)**

జులై 01, 20-16

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోది జులై 7 నుండి 11, 2016 వరకు మొజాంబిక్, సౌత్ ఆఫ్రికా, టాంజానియా మరియు కీన్యా లలో పర్యటించనున్నారు.

7 జులై న, మొజాంబిక్ లో, ప్రధాన మంత్రి రాష్ట్రపతి న్యూసి తో ద్వైపాక్షిక బంధాన్ని బలోపేతం చేసే మరియు మన అభివృద్ధి సహకారాన్ని పెంచే విషయాలములో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు.

8-9 జులై లలో, సౌత్ ఆఫ్రికా లో, ప్రధాన మంత్రి రాష్ట్రపతి జేకబ్ జుమ మరియు అక్కడి రాజకీయాలలో ఇతర సీనియర్ నేతలతో సౌత్ ఆఫ్రికా తో మన చారిత్రాత్మక బంధాలను మరింత పెంచే విషయమై సమావేశాలు జరుపుతారు. అంతర్జాతీయ వేదికలైన BRICS, IBSA, G-20 మరియు BASIC లతో సహా, సౌత్ ఆఫ్రికా తో మనము దగ్గరగా పని చేస్తున్నాము మరియు సహకారం కొనసాగిస్తున్నాము. ఈ పర్యటనలో, ప్రధాన మంత్రి జోహానేస్బర్గ్, పెటెర్మర్తిజ్బర్గ్ మరియు డర్బన్ కూడా సందర్శిస్తారు.

10 జులై న, టాంజానియా లో, ప్రధాన మంత్రి రాష్ట్రపతి జాన్ పొంబే మగుఫుల్ల్ తో పరస్పర సహకారాన్ని మరియు ఇరువురికీ సాధారణ ఆసక్తి కలిగిన ప్రధాన అంశాలలో అహగాహన పెంచే విషయములో సమావేశాలు జరుపుతారు.

11 జులై న, ప్రధాన మంత్రి కీన్యా లో వుంటారు మరియు రాష్ట్రపతి కెన్యాత్త తో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ఈ పర్యటనలో ప్రధాన మంత్రి నైరోబి విశ్వవిద్యాలయములో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడతారు.

గత సంవత్సరం అక్టోబర్ లో విజయవంతముగా జరిగిన IAFS-III లో ఆఫ్రికా భాగస్వాములతో పునరుద్ధరింపబడిన మన ద్వైపాక్షిక బంధాలను మరింత బలపరచి శక్తిని పుంజుకునేలాగా చేయాలన్న భారత్ కోరికను ప్రధాన మంత్రి ఆఫ్రికా ప్రధాన భూభాగం లో చేస్తున్న ఈ పర్యటన ప్రతిబింబిస్తుంది. ఉన్నత రాజనైతిక స్థాయి లో వున్న దగ్గర బంధాలను మరింత పటిష్టం చేయటానికి మరియు ఇరువురికీ సాధారణమైన ప్రధాన అంశాలపై పరస్పర సహకారాన్ని మరియు అవగాహన ను పెంపొందించుకోవటానికి ఈ పర్యటన అవకాశాలను అందిస్తుంది.

న్యూ ఢిల్లీ
జులై 1, 2016